క్లుప్తంగా

హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సులో ప్రవేశాలు

నెల్లూరురూరల్: వెంకటగిరిలోని ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుగా సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హ్యాండ్లూమ్స్ టెక్నాలజీపై మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వ శాఖచే సర్టిఫికెట్లు జారీ చేస్తామన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా ప్రవేశాలను కల్పిస్తామన్నారు. ఇంటర్మీడియట్ (ఎంపీసీ), ఐటీఐ ఉత్తీర్ణులైన వారు నేరుగా రెండో సంవత్సరంలో చేరొచ్చని, నెలకు రూ.2500 పై ఫండ్ ఇస్తామన్నారు. వివరాలకు 93999 36872, 98661 69908 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు. ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దువ్వూరు సమీపంలో రోడ్డు ప్రమాదం

- బస్సును ఢీకొట్టిన లారీ

వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై రాజేష్

సంగం: మండలంలోని దువ్వూరు సమీపంలో నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కనిగిరి నుంచి చెన్నై వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. బస్సులోని ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై రాజేష్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మిగిలిన ప్రయాణికులను మరో బస్సులో గమ్యస్థానాలకు పంపించారు. అలాగే వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. లారీ ముందు భాగం దెబ్బతింది.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు



తిరుమల: తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లోని 10 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. మంగళవారం అర్ధరాత్రి వరకు 76,240 మంది స్వామిని దర్శించుకున్నారు. 28,257 మంది తలనీలాలు అర్పించారు. కానుకల రూపంలో హుండీలో రూ.3.44 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టోకెన్లు కలిగిన భక్తులకు సకాలంలో దర్శనం లభిస్తోంది. దర్శన టోకెన్లు లేనివారు 8 గంటల్లో, ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన వారు 3 గంటల్లో స్వామిని దర్శించుకోగలుగుతున్నారు. ఇదిలా ఉంటే సర్వ దర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి మాత్రమే క్యూలోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. కేటాయించిన సమయానికంటే ముందు వెళ్లిన వారిని క్యూలోకి అనుమతించరని స్పష్టం చేసింది.

ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి

వైఎస్సార్‌సీపీ నేతలతో మాట్లాడుతున్న ప్రసన్నకుమార్‌రెడ్డి

- మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో బుధవారం నెల్లూరులోని తన నివాసంలో కోవూరు నియోజకవర్గానికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉండి పార్టీ కార్యక్రమాలను చేరవేయాలన్నారు. బూత్ కమిటీల పనితీరును సమగ్రంగా సమీక్షించిన ఆయన, ఎక్కడ లోపాలున్నాయో గుర్తించి వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ప్రతి బూత్‌లో ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు చేయడం, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులపై అప్రమత్తంగా ఉండటం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా కృషి చేయాలన్నారు. యువత, మహిళలను పెద్దఎత్తున పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని, సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు శివుని నరసింహారెడ్డి, ఇందుకూరుపేట మండల అధ్యక్షుడు మావులూరు శ్రీనివాసులురెడ్డి, బుచ్చి రూరల్ అధ్యక్షుడు చెర్లో సతీష్‌రెడ్డి, బుచ్చి మున్సిపాలిటీ అధ్యక్షుడు షేక్ షాహుల్, విడవలూరు మండల అధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, కోవూరు మండల అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీల ఇన్‌చార్జి కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనపల్లి ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వాగ్వాదం

- అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని ఫిర్యాదు
- లేఅవుట్‌ను పరిశీలించిన ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్

వివరాలు తెలుసుకుంటున్న దీపిక

పొదలకూరు: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద బుధవారం వాగ్వాదం చోటు చేసుకుంది. పట్టణంలోని సత్యనారాయణ లేఅవుట్లో ఇటీవల ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన 286 అంకణాలను ప్లాట్లుగా మార్చివేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ దీపిక విచారణ చేశారు. ఆమె విచారిస్తున్న సందర్భంగా ప్రజాప్రయోజన స్థలానికి సంబంధించి గతంలో ఫిర్యాదు చేసిన వారికి నోటీసులివ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయస్థానంలో కేసు నడుస్తున్న లేఅవుట్లో ప్రజాప్రయోజన స్థలాన్ని పది ప్లాట్లుగా మార్చి ఇటీవల నాలుగింటిని రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో పంచాయతీ సెక్రటరీ యశ్వంత్‌సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై హనీఫ్ కొన్నవారు, అమ్మిన వారిపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్లను అక్రమంగా చేశారని జిల్లాస్థాయి అధికారికి ఫిర్యాదు చేయడంతో స్పందించి విచారణ నిర్వహించారు. అయితే ఇరువర్గాల వారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు చేరుకుని డాక్యుమెంట్లను విచారణాధికారికి సమర్పించారు. ఓ వర్గం వారు ప్రజా ప్రయోజన స్థలాన్ని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. పంచాయతీ ఆధీనంలో ఉన్న స్థలంలో వారు మూడురోజుల క్రితం వాలీబాల్ కోర్టు, పార్కును ఏర్పాటు చేశారు. మరో వర్గం వారు అన్ని రకాల డాక్యుమెంట్లు ఉన్నాయని తమకే స్థలం చెందుతుందని వాదనలు వినిపించారు. బహిరంగ మార్కెట్లో స్థలం సుమారు రూ.4 కోట్ల వరకు ధర పలుకుంది.

- రికార్డులను పరిశీలించిన దీపిక సత్యనారాయణ లేఅవుట్, సత్యనారాయణ ట్రేడర్స్ రెండు చోట్ల స్థలాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇరువర్గాలు, పంచాయతీ సెక్రటరీ వద్ద స్టేట్‌మెంట్ రికార్డు చేశామన్నారు. ఇందుకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక రూపొందిస్తామన్నారు. ఆమె వెంట సబ్‌రిజిస్ట్రార్ శోభమ్మ ఉన్నారు.

9 నుంచి ఆవాజ్ రాష్ట్ర మహాసభలు

పోస్టర్లను ప్రదర్శిస్తున్న ఆవాజ్ నేతలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఈనెల 9, 10వ తేదీల్లో నెల్లూరులో ఆవాజ్ మూడో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని జిల్లా కార్యదర్శి రఫీక్ తెలిపారు. నెల్లూరులోని ఆవాజ్ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 9వ తేదీ ఉదయం భారత రాజ్యాంగం – లౌకికవాదం ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రు, ఆవాజ్ వ్యవస్థాపకులు గఫూర్ తదితరులు హాజరవుతారన్నారు. మతసామరస్యానికి, లౌకికత్వానికి ప్రతీక అయిన జిల్లాలో మొదటిసారిగా నిర్వహిస్తున్న సభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ, నాయకులు జానీబాషా, దాన్‌బాషా, కోశాధికారి సర్దార్ అహ్మద్, జిల్లా కమిటీ సభ్యులు నాయబ్ రసూల్, ఫయాజ్, రవూఫ్, మునీర్ అహ్మద్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు తొలగించే ప్రమాదముంది

- నాయకులు, కార్యకర్తలు జాగ్రత్త వహించండి
- ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: 'గ్రామాలకు చెందిన ఓటర్లు ఉద్యోగ, వ్యాపార పనుల రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉంటే ఆ ఓట్లను తొలగించే ప్రమాదం ఉంది. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు జాగ్రత్త వహించాలి' అని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని తన కార్యాలయంలో బుధవారం పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్)లో ఓటర్ల జాబితాను సరిచూసే కార్యక్రమం ఆత్మకూరు నియోజకవర్గంలో పదిరోజుల అనంతరం ప్రారంభం కానుందన్నారు. పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో లక్షలాది ఓట్లను తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ వారి ఓటును తొలగింపబడకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పార్టీ కమిటీల జాబితాను వెంటనే అందజేయాలని ఆయన నాయకులను కోరారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, సీహెచ్ కామాక్షయ్య నాయుడు, ఎస్ఆర్‌ఎ మీరామొహిద్దీన్, కె.కిశోర్, టీ.అశోక్, అంద్రా సుబ్బారెడ్డి, రాపూరు శ్రీనివాసులురెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కండలేరు నుంచి నీటి విడుదల

హెడ్ రెగ్యులేటర్ వద్ద నుంచి విడుదలవుతున్న కండలేరు జలాలు

రాపూరు: చెన్నై నగర ప్రజల దాహార్తి తీర్చేందుకు, నెల్లూరు, తిరుపతి జిల్లాల రైతులు, ప్రజల అవసరాల నిమిత్తం నీటిని కండలేరు జలాశయం నుంచి బుధవారం విడుదల చేశారు. తొలుత గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుగంగ ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కండలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఉన్న పవర్ ప్లాంట్ యూనిట్ నుంచి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కండలేరు జలాశయంలో 43 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. చెన్నై నగర ప్రజలకు, పరిశ్రమలకు, తిరుపతి, నెల్లూరు జిల్లా ప్రజలకు, రైతులకు తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం 130 రోజుల్లో 13.78 టీఎంసీలను నీటిని విడుదల చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. తిరుపతి జిల్లాలో 70 వేల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 54 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. చెన్నై నగరానికి తాగునీటి కోసం 5 టీఎంసీలు, రాపూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి, తిరుపతి ప్రాంతాలకు తాగునీటి కోసం 2, స్వర్ణముఖి బ్యారేజీకి 2, మేనకూరు పారిశ్రామిక వాడకు ఒక టీఎంసీని విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఈ గజేంద్రరెడ్డి, డీఈ అనిల్ బాబు, ఏఈ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నెల్లూరు (వేదాయపాళెం): లోకో పైలట్, గ్రూప్– డీ, ఏపీ హైకోర్టు రిక్రూట్‌మెంట్ – 2026 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రెండు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ సంచాలకురాలు పి.వెంకటలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ టెన్త్, డిగ్రీ మార్కుల జాబితాలు, ఏడాదికి రూ.లక్ష లోపుగల ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో కూడిన దరఖాస్తు ఫారాన్ని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 20వ తేదీ లోపు అందజేయాలన్నారు. వివరాలకు 938155 44779, 93902 39588 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలియజేశారు.

పిచ్చికుక్క దాడిలో పదిమందికి గాయాలు

సీతారామపురం: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఓ పిచ్చికుక్క దాడిలో పదిమంది గాయాలపాలయ్యారు. వడ్డవారిపల్లి, ఎస్సీ కాలనీ, అయ్యవారిపల్లి గ్రామాల్లో రెండురోజుల నుంచి సంచరిస్తున్న పిచ్చికుక్క పదిమందిని కరవడంతో వారంతా గాయపడ్డారు. బుధవారం ఎస్సీ కాలనీలో కుక్కను స్థానికులు చంపేశారు.

నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి : రూ.150
సన్నవి : రూ.50
పండ్లు : రూ.30

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నెల్లూరు-1 బ్రాంచ్, డి.నెం.16-1-273,
తిప్పరాజువారి వీధి, TVS కళ్యాణ్ మంటప్ ఎదురుగా, ట్రంక్ రోడ్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524001

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు

రుణగ్రహీత: శ్రీ విడవలూరు మస్తానయ్య, తండ్రి: సుబ్రహ్మణ్యం, 2/38, కొరుటూరు గ్రామం, ఇందుకూరుపేట మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు - 524313.
(హామీదారు/తనఖాదారు): శ్రీమతి విడవలూరు బ్రాహ్మణి, తండ్రి: విడవలూరు మస్తానయ్య, డి.నెం. 2/38 కొరుటూరు గ్రామం, ఇందుకూరుపేట మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు - 524313

బాకీపడిన బకాయి సొమ్ము **రూ.59,74,998.34 (రూపాయలు యాభై తొమ్మిది లక్షల డెబ్బై నాలుగు వేల తొమ్మిది వందల తొంభై ఎనిమిది రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే).** సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ **తేది.19-01-2026** న డిమాండ్ నోటీసును జారీచేసినారు.

రుణగ్రహీత సదరు బకాయిని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.02-05-2026** న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా రుణగ్రహీతను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను చెల్లించవలసిన బకాయిలు మరియు దానిపై వడ్డీ సహా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం రుణగ్రహీతలు తమ తనఖా ఆస్తిని విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నెల్లూరు బిట్-2 ఏరియా, సర్వే నెంబ. 1246,1247,1248 మరియు 1249 భూమిలో వేయబడిన ఇండ్ల ప్లాట్ల లే అవుట్ నందు, కొండాయపాలెం గ్రామం సర్వే నెం.1/పార్ట్ 2,3,4,6 నుండి 14,15/పార్ట్ భూములలో వేయబడిన ఇండ్ల ప్లాట్ల సందు ద్వారకా నగర్ అనే పేరుతో లే అవుట్ ప్లాన్ ప్రకారం వేయబడిన నెల్లూరు బిట్-2 ఏరియా, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో, సర్వే నెం.1247లో ఉన్న ప్లాట్ నెం.71 విస్తీర్ణం 33 అంకణాలు మరియు 24 చదరపు అడుగులు లేదా 266.66చ.గజాల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం.
హద్దులు: తూర్పు:ప్లాట్ నెం.72, దక్షిణం:లేఅవుట్ రోడ్డు, పడమర:ప్లాట్ నెం.70, ఉత్తరం:ప్లాట్ నెం.47.

తేది: 02-05-2026, స్థలం: నెల్లూరు
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిర భవన్ రోడ్డు, నెల్లూరు.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II, చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోదగిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **05 మే 2026**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

రుణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:
1. **వెలిశెట్టి సురేష్,** తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం: 4-56, శివాలయం స్ట్రీట్, రామతీర్థం, విడవలూరు(మండలం)-524218, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా.
2. **వెలిశెట్టి జయమ్మ,** భర్త: వెంకటేశ్వర్లు, డి.నెం: 4-56, శివాలయం స్ట్రీట్, రామతీర్థం, విడవలూరు(మండలం)-524218, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా.
3. **రాకాసి నాగరాజ్,** తండ్రి: ఆది శేషయ్య, కొత్తూరు, రామతీర్థం, విడవలూరు (మండలం)-524218, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం: రుణ ఖాతా నెం. **NELL2TF2201270006** ద్వారా రూ. **30,55,771/-** (అక్షరాలా ముప్పై లక్షల యాభై ఐదు వేల ఏడు వందల డెబ్బై ఒకటి రూపాయలు మాత్రమే) చెల్లించాలి. **డిమాండ్ నోటీసు తేది: 02-12-2025**

ఆస్తి వివరములు:
NELL2TF2201270006 - స్థిరాస్తి వివరములు: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, అల్లూరు సబ్ జిల్లా, విడవలూరు మండలం, రామతీర్థం పంచాయతీ, పరిధి మజరా, రామతీర్థం గ్రామం, ఎస్.నెం. 88/5, శివాలయం వీధి నందు గల ఆస్తికి హద్దులు: **తూర్పు:** ఈ కృష్ణయ్య మరియు యం రమణయ్య గారి ఇల్లు, **దక్షిణం:** శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వారి స్థలం, **పడమర:** ఎం. జయమ్మ ద్వారా ఎస్ సురేష్ కు గిఫ్ట్ గా ఇవ్వబడిన స్థలం, **ఉత్తరం:** రాజ వీధి. ఈ పై హద్దుల మధ్య గల 55 అంకణములు లేదా 440 చదరపు గజాల ఖాళీ స్థలం. పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తి అంతా వెలిశెట్టి సురేష్, తండ్రి: వెంకటేశ్వర్లు గారి పేరు మీద ఉన్నది.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, రుణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరుపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 05.05.2026
ప్రదేశం : నెల్లూరు
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CO- SAM(Stressed Asset Management)
డి.నెం.9-35, కాపూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 6362844637, E Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ, సాధారణంగా ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జ్‌లో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డ్ క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డ్ క్రెడిటార్ గారు సదరు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ -వేలం తేది మరియు సమయం : 26-05-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

ధరావత్తు చెల్లింపునకు ఆఖరు తేది : 25-05-2026, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

రుణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: **శ్రీ నాగలాపురం శ్యామ్‌రాజ్ (A/c No.1230306004293)** డి.నెం. 7/1/1039, ఏబిఎమ్ చర్చ్ కాంపౌండ్, బోసుబొమ్మ దగ్గర, సుబేదార్‌పేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524001. **శ్రీ నాగలాపురం శ్యామ్‌రాజ్ గారి తెలియని లీగల్ వారసులు,** డి.నెం.7/1/1039, ఏబిఎమ్ చర్చ్ కాంపౌండ్, బోసుబొమ్మ దగ్గర, సుబేదార్‌పేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524001. **బ్రాంచ్ ఆఫీస్ : నెల్లూరు (037000), డిమాండ్ నోటీసు తేది.08-01-2026,** ఈ అమ్మకం ప్రకటన జారీ చేసిన ప్రకారం **తేది: 31-03-2026 నాటికి బకాయి రూ.14,16,369/- + తేది.01-04-2026** నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు, (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక స్వాధీనతా తేది : 17-03-2026**

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	ధరావత్తు (ఇఎమ్‌డి)
ఐటమ్ నెం.1: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్ రిజిస్ట్రీ, ఎ.బి.ఎమ్. గర్ల్స్ హై స్కూల్ కాంపౌండ్, సుభాష్ చంద్ర బోస్ రోడ్డు, పాత వార్డు నెం.9, కొత్త వార్డు నెం.7, సమీప డి.నెం.783 లోని 20 అంకణములు (18 అంకణములు 4 చ.అడుగులు లేదా 53,882 చ.మీటర్ల మొత్తంలో) విస్తీర్ణం గల స్థలం అందు 510 చ.అడుగుల విస్తీర్ణంతో గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు. **హద్దులు: తూర్పు :** ఈ ఇంటికి మరియు ముత్తింటాల రోశయ్య గారి ఇంటికి మధ్య గల ఉమ్మడి గోడ, **దక్షిణం :** మూర్తి వంశపు గారి ఇల్లు, **ఉత్తరం :** ఐటమ్ నెం.2, **పడమర:** సిఎస్ఐ క్వార్టర్స్ వైపునకు పోవు మెయిన్ రోడ్డు. **ఆస్తి ఈక్విటబుల్ మార్ట్‌గేజ్ పాలసీలతో కలదు.** **ఐటమ్ నెం.2:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్ రిజిస్ట్రీ, ఎ.బి.ఎమ్. గర్ల్స్ హై స్కూల్ కాంపౌండ్, సుభాష్ చంద్ర బోస్ రోడ్డు, పాత వార్డు నెం.9, కొత్త వార్డు నెం.7, సమీప డి.నెం.783 లోని 20 అంకణములు విస్తీర్ణం గల ఆస్తి. **హద్దులు: తూర్పు :** ఇతరులకు అమ్మిన సిఎస్ఐ స్థలం - పొడవు 4.00 అ॥లు, **దక్షిణం :** ఐటమ్ నెం.1 ఆస్తి కొంతమేర మరియు ముత్తింటాల రోశయ్య గారి ఇంటి గోడ కొంతమేర - పొడవు 4.00 అ॥లు, **పడమర :** సిఎస్ఐ క్వార్టర్స్ వైపునకు పోవు మెయిన్ రోడ్డు - పొడవు 4.00 అ॥లు, **ఉత్తరం :** జి.కె భాస్కరరావు - పొడవు 70.00 అ॥లు., **ఆస్తి ఈక్విటబుల్ మార్ట్‌గేజ్ పాలసీలతో కలదు.** **ఆస్తి యజమాని :** శ్రీ నాగలాపురం శ్యామ్‌రాజ్, తండ్రి : ఎన్. సుందరయ్య	రూ. 8.25 లక్షలు	రూ. 0.825 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలకు అనుగుణంగా దిగువ తెలుపు తెలిపిన నిబంధనలకు అనుగుణంగా అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి పరిజ్ఞానం మేరకు పైన తెలిపిన షెడ్యూల్‌లోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరములు మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, పరిహరించుటకుగాను అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. [illegible]
5. అమ్మకం ఇ-వేలం పోర్టల్ **https://baanknet.com** ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.26.05.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
6. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి **https://baanknet.com & www.pnbindia.in** వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 04-05-2026, ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

వాణిజ్య గ్యాస్ ధరల పెంపు దారుణం

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వాణిజ్య గ్యాస్ ధరల పెంపు దారుణమని పలువురు నేతలు అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఖాళీ సిలిండర్లతో నెల్లూరులోని ఆజాద్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ కేంద్రం వాణిజ్య సిలిండర్‌పై ఏకంగా రూ.993 పెంచడంతో చిన్న టిఫిన్ సెంటర్ల నిర్వాహకులపై పెనుభారం పడిందన్నారు. మూడు నెలల వ్యవధిలో 81 శాతం గ్యాస్ ధరలను పెంచడం దారుణమన్నారు. 2014లో రూ.400 ఉన్న డొమెస్టిక్ గ్యాస్ ధర నేడు రూ.1,000కి చేరువలో ఉందన్నారు. ఇది నరేంద్రమోదీ వైఫల్యానికి నిదర్శనమన్నారు. గ్యాస్ ధరలను తగ్గించాలని లేకపోతే రానున్న రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రమణయ్య, సిరాజ్, సుధాకర్, అజీజ్, లీలామోహన్, షానవాజ్, వనజ, శీనయ్య, అహ్మద్, మహీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 43 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 43 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ గజేంద్రరెడ్డి తెలిపారు. కండలేరు నుంచి సత్యసాయి గంగ కాలువకు 400, లోలెవల్ కాలువకు 50, హైలెవల్ కాలువకు 50, పిన్నేరు కాలువకు 20, మొదటి బ్రాంచ్ కాలువకు 5 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.

కేజీబీవీల్లో సీఆర్టీలు, పీజీటీలకు బదిలీల కౌన్సెలింగ్

నెల్లూరు(టౌన్): జిల్లాలోని కేజీబీవీల్లో పనిచేస్తూ 8 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రిన్సిపల్స్, ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీఆర్టీలు, పీజీటీలకు బుధవారం సమగ్రశిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నెల్లూరులోని కార్యాలయంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. కావలి కేజీబీవీలో 8 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రిన్సిపల్‌తోపాటు ఐదేళ్లు పూర్తి చేసుకున్న ఆరుగురు సీఆర్టీలను ఆయా ప్రాంతాల్లోని కేజీబీవీలకు బదిలీ చేశారు. వీరితోపాటు రిక్వెస్ట్ బదిలీల కింద దరఖాస్తు చేసుకున్న మరో ముగ్గురు సీఆర్టీలు, ఒక పీఈటీని ఆయా ప్రాంతాలకు బదిలీ చేశారు. వీరంతా త్వరలో బదిలీ అయిన ప్రాంతాల్లో జాయిన్ కావాల్సి ఉంది.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE
■ గూడూరు NH5కు, బుచ్చి హైవేకు,3వ మైలు మైపాడు రోడ్డుకు ఆనుకుని NRI NUDA ప్లాట్లు అమ్మబడును. బ్యాంకు లోనుసౌకర్యం. నో బ్రోకర్స్. SVS 9492526014,6304182517 [NA-22667]

TO-LET
■ నెల్లూరు AC నగర్, BCKC కళ్యాణ మండపం వీధిలో 1400 Sqft గల 2BHK ఇండిపెండెంట్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్, కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. 8099522698. [NA-7414]

SERVICES

GOLD FINANCE
■ MVS Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి కొనబడును.సాయిబాబాగుడి ఎదురుగా, వేదాయపాళెం, నెల్లూరు. 9346332308, 9281458813. [NA-11599]

WANTED
■ Wanted Female Computer operator Nellore town,Qly: Degree, Type speed, Internet knowledge, Cont No:75699 10229 [NA-11605]
■ ఫోర్స్ మోటార్స్ కంపెనీ షోరూం (నెల్లూరు, ఆత్మకూరు) నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అమృత మోటార్స్ బుజబుజ నెల్లూరు. Cell : 9492934103 [NA-11598]
■ అంజన ఎస్టేట్ బిల్డర్స్ కంపెనీ నందు పని చేయుటకు సైట్ ఇంజనీర్లు & సైట్ ఇంచార్జిలు & ఆఫీస్ బాయ్స్ & డ్రైవర్లు కావలెను సంప్రదించుటకు : 89789 78996. [NA-22670]
■ సూళ్ళూరుపేటలోని సంతవేలూరు వద్ద సెక్యూరిటీ SO కావలెను. 10th (or) Inter, 12 గం॥ డ్యూటీ, జీతం : 18000/- సంప్రదించండి. సెల్ : 72880 04466. [N-1304955]
■ ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పని చేయుటకు సూపర్ వైజర్ మరియు అనుభవం గల ప్లంబర్ - ఎలక్ట్రీషియన్ కావలెను. సంప్రదించండి. 8886108524 [N-1304956]

CHANGE OF NAME
I, PETA LAVANYA (Old name), Resident of Main Veedhi, Chittamuru (Vil), Buradagali, Kothapalem, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as PETA LAVANYA REDDY (New name) W/o.PETA MOHAN REDDY.

■ సేల్స్ బాయ్స్ (అనుభవం గల / ఫ్రెషర్స్) కావలెను.30సం॥లోపు జీతం:13000. నెల్లూరు పరిసర ప్రాంతాలవారు సంప్ర. నవతా టెక్స్‌టైల్స్, ట్రంకురోడ్డు. సెల్ : 92464 26176. [NA-022]
■ OP, రిసెప్షన్, ఫార్మసిటీ స్టాఫ్ కావలెను. ఫుల్ టైం (9am - 7.30pm) పార్ట్ టైం (6pm-9pm) కస్తూరిబా హాస్పిటల్, సండే మార్కెట్ దగ్గర, నెల్లూరు. 94919 22489. [NA-22672]
■ నెల్లూరు టౌన్ వి.ఆర్.కాలేజీకి దేవునిలో మ్యారేజ్ బ్యూరో ఆఫీసులో పని చేయుటకు మహిళలు కావలెను. ఇంగ్లీషు చదువుట వ్రాయట వచ్చి ఉండాలి. 94417 79077, 76720 59944. [N-806610]
■ నెల్లూరు మిని బైపాస్ రోడ్డు టి.డి.పి. ఆఫీసు ఎదురుగా HPCL పెట్రోలు బంకులో పని చేయుటకు పంపు బాయ్స్ / గర్ల్స్ కావలెను. జీతం : 15000 ☏ 89199 23469, 93418 28889. [NA-22673]
■ Dotterra వెల్నెస్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు స్టాఫ్ మరియు Ayush, Bhams Lady Incharge కావలెను. సంప్ర॥ 77020 23359. [NA-11597]
■ ప్రముఖ కాలేజీలలో సూపర్వైజర్స్, డ్రైవర్స్, Jr, Sr Assts, స్టోర్ ఇంచార్జి, మెస్ ఇంచార్జి లైబ్రేరియన్, Accounts, Ex ఆర్మీ వా. రూమ్+ ఫో PF, ESI జీ 18 to 35 వేలు. 70950 79779 [B-801398]
■ శివకార్తికేయ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 20K. Ph: 9912011499, 9912011899 [SCA2601265]
■ ఆసియా మొబైల్స్ షాపుకు (ట్రంకురోడ్డు లక్ష్మి సెంటర్ దగ్గర) సేల్స్‌బాయ్స్, సేల్స్ గర్ల్స్ (పెండ్లి అయిన వారైనా వయస్సు 30 సం॥ల లోపు) కావలెను. విద్యార్హత : ఇంటర్ / 10th పాస్. సెల్ : 93471 10899 [NA-025]

CHANGE OF NAME
I, SIVAREDDY SAHITYA (Old name), Resident of 5-692, Sri Rangaraja Puram, Near District Library, Stone house peta, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as SIVA REDDY SAHITYA REDDY (New name) W/o. SIVA REDDY SIVA KANTH REDDY

CHANGE OF NAME
I, ALLI SRILATHA (Old name), Residing at Padamara Gogulapalli (Vil), Alluru(M), SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name after Marriage as KAVALI MAHITHA (New name) W/o.KAVALI MASTHAN. I further declare that both names are one and the same person.

■ నెల్లూరు హైవే దగ్గర గల ప్రముఖ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు 2 నుండి 3 సం॥ అనుభవం గల వెయిటర్స్, స్టీవార్డ్స్ (Male / Female) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. contact 98585 98555. [NA-22666]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

Scanned with OKEN Scanner